ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్త విభాగం

జాతీయ వార్తలు

తేదీ.23.09.2025 సమయం. 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్ గాంధీనగర్‌లో 2025 అంకుర సంస్థల సమావేశాన్ని ప్రారంభిస్తారు.
2. రక్షణ, ఔషధాలు, రసాయనాలు తదితర కీలక రంగాలలో భారత్, మొరాకో దేశాల మధ్య - భాగస్వామ్యాలను మరింత బలోపేతం చేసేందుకు చర్చలు జరిగాయి.
3. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 71వ జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రదానం చేస్తారు.
4. ఈ రోజు ఒడిశాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం హెచ్చరించింది.

-------------------------

**AMIT SHAH START UP**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు గుజరాత్ గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో - 2025 అంకుర సంస్థల సమావేశాన్ని ప్రారంభిస్తారు. గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్, రాష్ట్ర ఉన్నత, సాంకేతిక విద్యా శాఖ మంత్రి - రుషికేష్ పటేల్ ఆ సమావేశంలో పాల్గొంటారు. రాష్ట్ర విద్యా శాఖ నిర్వహించే ఈ రెండు రోజుల కార్యక్రమంలో వెయ్యికి పైగా అంకుర సంస్థలు, 5 వేల మంది ఆవిష్కర్తలు, వంద మంది పరిశ్రమ మార్గదర్శకులు, యాభైకి పైగా పెట్టుబడిదారులు, ప్రముఖ విధాన నిర్ణేతలను ఒకే వేదికపై తీసుకురావడం ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం. 20 రాష్ట్రాల నుండి 170 పైగా అంకుర సంస్థలు పాల్గొంటాయి. వీటిలో స్టార్టప్ ఇండియా, ఎలక్ట్రానిక్స్, సమాచార, సాంకేతిక మంత్రిత్వ శాఖ రక్షణ నైపుణ్యం ఆవిష్కరణలు ఉంటాయి.

**NSD**

--------------------------

**RAJNATH-TRADE-MOROCCO**

భారత్, మొరాకో దేశాల మధ్య - రక్షణ, ఔషధాలు, రసాయనాలు వంటి కీలక రంగాలలో భాగస్వామ్యాలను మరింతగా బలోపేతం చేసేందుకు చర్చలు జరిగాయి. రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ - మొరాకో వాణిజ్య మంత్రి రియాద్ మెజ్జూర్ తో రబాత్‌లో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా, భారత్-మొరాకో దేశాల మధ్య పారిశ్రామిక సహకారాన్ని మెరుగుపరచడం ప్రాముఖ్యతను మెజ్జూర్ ప్రముఖంగా ప్రస్తావించారని, ఇది ఇరుదేశాల మధ్య ఉన్న దీర్ఘకాలిక స్నేహ సంబంధాలతో ముడిపడి ఉందని రక్షణ మంత్రిత్వ శాఖ - సామాజిక మాధ్యమ పోస్ట్‌లో తెలిపింది.

**NSD**

--------------------------

**PM-UJJWALA**

ప్రధాన మంత్రి ఉజ్వల యోజన పథకం కింద ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో కొత్తగా 25 లక్షల LPG కనెక్షన్లను అందించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రభుత్వ నిర్ణయం పండగ సమయంలో మహిళలకు కొత్త ఆనందాన్ని కలిగించడమే కాకుండా, మహిళా సాధికారత సంకల్పాన్ని బలోపేతం చేస్తుందని ప్రధానమంత్రి అన్నారు.

ఈ సందర్భంగా పెట్రోలియం, సహజ వాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరి మీడియాతో మాట్లాడుతూ... 25 లక్షల కొత్త కనెక్షన్లలో ప్రభుత్వం ప్రతి కనెక్షన్ పై 2 వేల రూపాయలకు పైగా ఖర్చు చేస్తుందని తెలిపారు. దీంతో ఉజ్వల పథకం లబ్దిదారుల సంఖ్య 10 కోట్ల 58 లక్షలకు చేరుతుందని అన్నారు.

**S/B HARDEEP SINGH PURI**

**NSD**

--------------------------

**10TH NATIONAL AYURVEDA DAY**

10వ జాతీయ ఆయుర్వేద దినోత్సవాన్ని ఈరోజు గోవాలోని అఖిల భారత ఆయుర్వేద విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తారు. సాంప్రదాయ భారతీయ వైద్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించటంలో ఇది ఒక చారిత్రాత్మక మైలురాయిగా నిలుస్తుంది. ఈ దినోత్సవాన్ని కేంద్ర ఆయుష్ మంత్రిత్వ శాఖ సహాయ మంత్రి ప్రతాప్‌రావు జాదవ్ ప్రారంభిస్తారు. 'ఆయుర్వేద ఫర్ పీపుల్, ఆయుర్వేద ఫర్ ప్లానెట్' అనే ఇతివృత్తంతో ఈ ఏడాది ఈ కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా, ఆయుర్వేద రంగంలో చేసిన విశిష్ట సేవలకు గాను జాతీయ ధన్వంతరి ఆయుర్వేద అవార్డులు 2025ను కూడా ప్రదానం చేస్తారు.

**NSD**

--------------------------

**NATIONAL FILM AWARDS 2023**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు న్యూఢిల్లీలో 71వ జాతీయ చలనచిత్ర అవార్డులను ప్రదానం చేస్తారు. ఈ సందర్భంగా, ప్రముఖ నటుడు, దర్శకుడు, నిర్మాత మోహన్‌లాల్‌ను సినిమా రంగంలో అత్యున్నత పురస్కారమైన దాదాసాహెబ్ ఫాల్కే అవార్డుతో సత్కరిస్తారు. చిత్రనిర్మాణం, కథ, నటన, విభాగాలలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన వారికి ఈ అవార్డులను ప్రదానం చేస్తారు. ఉత్తమ ఫీచర్ ఫిల్మ్ అవార్డును హిందీ చిత్రం 12th ఫెయిల్ కి, ఉత్తమ హిందీ ఫీచర్ ఫిల్మ్ అవార్డును "కాదల్ ఎ జాక్‌ఫ్రూట్ మిస్టరీ" కి అందజేస్తారు. ఉత్తమ నటుడి విభాగంలో, జవాన్ చిత్రం నటుడు - షారుఖ్ ఖాన్ కి, 12th ఫెయిల్ చిత్రం నటుడు - విక్రాంత్ మాస్సేలకు అవార్డులను ప్రదానం చేస్తారు. ఉత్తమ నటి అవార్డును "మిసెస్ ఛటర్జీ వర్సెస్ నార్వే" చిత్రంలో నటనకు గాను రాణి ముఖర్జీకి అందజేస్తారు.

**NSD**

--------------------------

**SIGN LANGUAGE DAY EVENT**

ఈరోజు అంతర్జాతీయ సంజ్ఞా భాషా (సైన్ లాంగ్వేజ్) దినోత్సవాన్ని జరుపుకుంటున్నారు. దివ్యాంగుల సాధికారత శాఖ పరిధిలోని భారత సంజ్ఞా భాషా పరిశోధన, శిక్షణ కేంద్రం ఈరోజు

న్యూఢిల్లీలో సంజ్ఞా భాషా దినోత్సవాన్ని నిర్వహించనుంది. కాగా, వినికిడి లోపం గలవారికి సంజ్ఞా భాషపై అవగాహన కల్పించేందుకు ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సెప్టెంబర్ 23ని అంతర్జాతీయ సంజ్ఞా భాషల దినోత్సవంగా ప్రకటించింది. ఈ ఏడాది 'సైన్ లాంగ్వేజ్ హక్కులు లేకుండా మానవ హక్కులు లేవు' అనే ఇతివృత్తంతో దీనిని నిర్వహిస్తున్నారు.

**NSD**

--------------------------

## JAISHANKAR-SERGIO GOR

ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 80వ సమావేశం సందర్భంగా విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్ జైశంకర్ భారత్ లో అమెరికా రాయబారిగా నియమితులైన సెర్గియో గోర్‌తో నిన్న సమావేశమయ్యారు. ద్వైపాక్షిక సంబంధాలను మరింత ముందుకు తీసుకెళ్ళేందుకు ఇరువురు నేతలు చర్చలు జరిపారు. అంతకుముందు, జైశంకర్ అమెరికా విదేశాంగ కార్యదర్శి మార్కో రూబియోతో సమావేశమై ప్రస్తుతం ఆందోళన కలిగించే అనేక ద్వైపాక్షిక, అంతర్జాతీయ అంశాలపై చర్చించారు. ఉన్నత స్థాయి ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ వారోత్సవాల కోసం నిన్న న్యూయార్క్ చేరుకున్న జైశంకర్, వరుస ద్వైపాక్షిక, బహుపాక్షిక సమావేశాలను నిర్వహిస్తారు.

**NSD**

--------------------------

## IMD-WEATHER

ఈ రోజు ఒడిశాలో అక్కడక్కడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఛత్తీస్ గఢ్, కోస్తాంధ్ర, పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, మధ్య మహారాష్ట్ర, మరాఠ్వాడ, ఈశాన్య రాష్ట్రాలలోని కొన్ని ప్రాంతాలలో ఈరోజంతా ఒక మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. అండమాన్ నికోబార్ దీవులు, కోస్తాంధ్ర, పశ్చిమబెంగాల్, ఒడిశాలలో ఈరోజు ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన

జల్లులు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది. మరో మూడు రోజుల పాటు ఈ ప్రాంతాలలో ఇటువంటి పరిస్థితులే కొనసాగుతాయని కూడా వాతావరణ శాఖ తెలిపింది.

**NSD**

--------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ నెల 28వ తేదీ ఆదివారం ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 126వ సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

--------------------------

**CRICKET- ASIA CUP**

ఆసియా కప్ T20 క్రికెట్‌లో భాగంగా అబుదాబిలోని షేక్ జాయెద్ స్టేడియంలో ఈరోజు జరిగే సూపర్ ఫోర్ మ్యాచ్‌లో శ్రీలంక, పాకిస్తాన్ జట్లు తలపడతాయి. ఈ మ్యాచ్ రాత్రి 8 గంటలకు ప్రారంభమవుతుంది. కాగా భారత్, బంగ్లాదేశ్ ఇప్పటికే చెరో రెండు పాయింట్లతో ఉండగా, పాకిస్తాన్, శ్రీలంకల దేశాలు ఆడిన రెండు మ్యాచ్ లు ఓడిపోయాయి. దీంతో ఈ మ్యాచ్ రెండు జట్లకు కీలకం కానుంది. ఈ మ్యాచ్‌లో ఓడిన జట్టు ఫైనల్ రేసు నుంచి పూర్తిగా నిష్క్రమిస్తుంది.

**NSD**

--------------------------

**INDIA NAVAL-SRI LANKA**

శ్రీలంకతో రక్షణ సహకారాన్ని బలోపేతం చేసే లక్ష్యంతో నాలుగు రోజుల అధికారిక పర్యటన నిమిత్తం భారత నావికాదళ ప్రధానాధికారి అడ్మిరల్ దినేష్ కె త్రిపాఠి కొలంబోకు వెళ్లారు. శ్రీలంక రక్షణ దళాధిపతులు, రక్షణ కార్యదర్శితో ఆయన నిన్న చర్చలు జరిపారు. సముద్ర భద్రత, శిక్షణా సామర్థ్యం పెంపుపై కేంద్రీకృతమై చర్చల కోసం అడ్మిరల్ త్రిపాఠి, శ్రీలంక ప్రధాన మంత్రి డాక్టర్ హరిణి అమరసూర్య, ప్రభుత్వ ఉన్నతాధికారులను కూడా కలుస్తారు. రేపు కొలంబోలో జరిగే 12వ గాలే చర్చలు 2025లో ఆయన ప్రసంగిస్తారు.

**NSD**

--------------------------

**MK::ANJALI MP-I 23.09.2025**

**AMIT SHAH START UP**

Union Home Minister Amit Shah will inaugurate the Startup Conclave 2025 at Mahatma Mandir in Gandhinagar today. Gujarat Chief Minister Bhupendra Patel and the State Higher and Technical Education Minister Rushikesh Patel will be present at the opening ceremony. The two-day event, which has been organised by the state Education department will feature more than 1,000 startups, 5,000 innovators, 100 industry mentors, 50 plus venture funds, and leading policymakers on a single platform.

The conclave will also showcase 170 plus startups from 20 states, including those selected by Startup India, Ministry of Electronics and Information Technology, and innovations for defence excellence. The state government will also facilitate the signing of 50 MoUs between startups, investors, and financial institutions, alongside the distribution of funding cheques and Letters of Intent to selected ventures.

**APARNA KHUNT/AHMEDABAD/MAIL/0653HRS**

**MK MP-I 23.09.2025**

**RAJNATH-TRADE-MOROCCO**

Defence Minister Rajnath Singh met Morocco's Minister of Trade, Mr Ryad Mezzour, in Rabat. In a social media post, the Defence Ministry

informed that during the meeting, Mr Mezzour highlighted the importance of enhancing industrial cooperation between India and Morocco, bound by a long-standing friendship. The Ministry added that the discussions centred on deepening partnerships in key sectors, including defence, pharmaceuticals, and chemicals.

**PRIYA/0806HRS**

**MK** **MP-I**
**23.09.2025**

**IMD-WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy to very heavy rainfall at isolated places over Odisha today. Places over Chhattisgarh, Coastal Andhra Pradesh, Gangetic West Bengal, Jharkhand, Madhya Maharashtra, Marathwada and the north-eastern states are also expected to receive moderate to heavy rainfall throughout the day. The weather department further predicted thunderstorm accompanied with lightning and gusty winds at places over Andaman and Nicobar Islands, Coastal Andhra Pradesh, Gangetic West Bengal and Odisha today. Similar weather conditions over these regions are expected to prevail till the 26th of this month.

**PRIYA/0741HRS**

**MK** **MP-I**
**23.09.2025**

**NATIONAL FILM AWARDS 2023 (WITH V/C)**

President Droupadi Murmu will confer the 71st National Film Awards for the year 2023 in New Delhi today. On the occasion, legendary actor, director, and producer, Mohanlal will be honoured with Dadasaheb Phalke Award, the highest recognition in the field of Cinema. Our correspondent has the details:

**[V/C-PRIYA IN GNR MAIL]**

The 71st National Film Awards for the year 2023 will be conferred in various categories to celebrate excellence in filmmaking, storytelling, and

acting. The Best Feature Film Award will be given to the Hindi movie '12th Fail,' while the Best Hindi Feature Film Award will be presented to 'Kathal: A Jackfruit Mystery.' In the Best Actor category, the awards will be presented to actor Shah Rukh Khan for his film Jawan and actor Vikrant Massey for 12th Fail. The Best Actress award will be given to actress Rani Mukerji for her performance in the film Mrs. Chatterjee vs. Norway. Sudipto Sen’s The Kerala Story will be conferred the Best Direction award, and the Hindi film Rocky Aur Rani Kii Prem Kahaani will be given the award for Best Popular Film Providing Wholesome Entertainment. Shilpa Rao and PVNS Rohit will be conferred the awards for Best Playback Singers for songs in the Hindi film Jawan and the Telugu film Baby. Priya Mondal, Akashvani News, Delhi.

**PRIYA/SHIVANG/0655HRS**

**MK::ANJALI MP-II 23.09.2025**

**INDIA NAVAL-SRI LANKA**

India’s Chief of Naval Staff, Admiral Dinesh K Tripathi, has arrived in Colombo on a four-day official visit aimed at strengthening defence cooperation with Sri Lanka. He held talks with Sri Lanka’s service chiefs and the Defence Secretary yesterday. Admiral Tripathi is also scheduled to meet Prime Minister Dr. Harini Amarasuriya and senior government leaders for discussions centred on maritime security, training, and capacity enhancement. He will address the 12th edition of the Galle Dialogue 2025 in Colombo tmorrow. The international conference, which brings together naval leaders and strategic experts, is focusing this year on the Maritime Outlook of the Indian Ocean under Changing Dynamics. The visit highlights India and Sri Lanka’s close naval cooperation, including joint exercises and regional engagements, and reinforces their shared vision for stability and security in the Indian Ocean region.

**DR. AHMED MUYEEN FAROOQI/COLOMBO/MAIL/0727HRS**